# భక్తి.. ఐక్యత.. బీఆర్ఎస్ శక్తి!

## ముత్యాలమ్మ దర్శనానికి కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరండి

### బీఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు

**శుభోదయ డైనమిక్ న్యూస్**, హుజూర్ నగర్, సెప్టెంబర్5 హుజూర్ నగర్ పట్టణంలో ప్రతి ఏటా అంగరంగ వైభవంగా జరిగే పెద్ద ముత్యాలమ్మ, చిన్న ముత్యాలమ్మ జాతరను పురస్కరించుకొని అమ్మవారి దర్శనానికి ఐక్యంగా తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పండుగను విజయవంతం చేద్దామని పిల్లుట్ల రఘు పిలుపునిచ్చారు. ముత్యాలమ్మ జాతర సందర్భంగా రేపు ఆదివారం నిర్వహించనున్న అమ్మవారి దర్శనం, ప్రభల కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం 10 గంటలకు హుజూర్‌నగర్ పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ నుంచి ముత్యాలమ్మ గుడి వరకు కార్యకర్తలు, అభిమానులతో కలిసి అమ్మవారి దర్శనానికి తరలివెళ్లనున్నట్లు తెలిపారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులకు మంచి జరగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఆదివారం సాయంత్రం 7 గంటలకు 28వ వార్డు, మాధవ రాయిని గూడెం గ్రామంలో నిర్వహించే ముత్యాలమ్మ పండుగ సందర్భంగా అమ్మవారి దర్శనం, ప్రభల కార్యక్రమాల్లో పిల్లుట్ల రఘు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ, ప్రస్తుత ఎంపీటీసీలు, ప్రస్తుత, మాజీ సర్పంచులు,



ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, సోషల్ మీడియా కన్వీనర్లు, యువజన నాయకులు, ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలు, రఘు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# జాతరకు ముస్తాబైన ముత్యాలమ్మ ఆలయాలు

## భక్తుల రద్దీకి పటిష్ట భద్రతా ఏర్పాట్లు.. సీసీ కెమెరాలతో నిరంతర నిఘా

**శుభోదయ డైనమిక్ న్యూస్ హుజూర్‌నగర్** : హుజూర్‌నగర్ పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహించే ముత్యాలమ్మ తల్లి జాతరకు ఆలయాలు ముస్తాబయ్యాయి. శ్రావణ మాసంలో ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించే ఈ జాతరకు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానుండటంతో ఆలయ పరిసరాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

జాతరలో భాగంగా ఆదివారం పెద్ద ముత్యాలమ్మ తల్లి జాతర, సోమవారం చిన్న ముత్యాలమ్మ తల్లి జాతర నిర్వహించనున్నారు. అనంతరం కనకదుర్గమ్మ తల్లి జాతరను కూడా వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. జాతర సందర్భంగా మహిళలు బోనాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించడంతో పాటు, రైతులు ప్రభ బండ్లను అలంకరించి మేళతాళాలతో ఊరేగింపుగా తరలివచ్చే సంప్రదాయం కొనసాగనుంది.

**భద్రతకు పెద్దపీట :**



భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నారు. ఆలయ పరిసరాలు, ప్రధాన రహదారులు, భక్తులు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించనున్నారు. ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల రాకపోకలు సజావుగా సాగేందుకు పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా మోహరించనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు, పార్కింగ్, ట్రాఫిక్ మళ్లింపులు, అత్యవసర సేవలకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. హుజూర్‌నగర్ ముత్యాలమ్మ జాతరకు ప్రత్యేక చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యత ఉండటంతో ప్రతి ఏడాది పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ఈసారి కూడా జాతరను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, పటిష్ట భద్రత మధ్య విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు, ఆలయ కమిటీ సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఉపాధ్యాయులతోనే సమాజ సమూల మార్పు



**సూర్యాపేట బ్యూరో,శుభోదయ డైనమిక్** సమాజంలో సమూల మార్పు, ఉత్తమ రాష్ట్రం, దేశ నిర్మాణం ఉపాధ్యాయుల ద్వారానే సాధ్యమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం సూర్యాపేటలో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.తన తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయులేనని, తన ఎదుగుదలకు గురువులే పునాది అని కలెక్టర్ పేర్కొన్నారు. సాంకేతికత, కృత్రిమ మేధ ఎంత అభివృద్ధి చెందినా విద్యార్థులను సరైన మార్గంలో నడిపించే గురువు స్థానాన్ని ఏ యంత్రమూ భర్తీ చేయలేదన్నారు. విద్యార్థుల్లో పాఠ్యాంశాలతో పాటు మానవతా విలువలు, మంచి చెడులను గుర్తించే నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందించాలని సూచించారు.సూర్యాపేట విద్యా రంగం ప్రస్తుతం టేకాఫ్ దశలో ఉందని, రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఈఓ అశోక్, డీఆర్వో ప్రేమ్ రాజ్, డీఐఈఓ సులోచన రాణి, ఆర్‌సీవోలు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్‌లో రూ.344.92 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం





**నల్గొండ బ్యూరో, శుభోదయ డైనమిక్** ప్రజా పాలన పేదలు, మహిళలు, రైతులు, యువతతో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి పనిచేస్తుందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం నకిరేకల్‌లో రూ.344.92 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ప్రాంతీయ వైద్యశాలను సీఎం ప్రారంభించారు. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, రూ.45.6 కోట్లతో రహదారుల నిర్మాణం, రూ.20 కోట్లతో సమీకృత మండల కార్యాలయాల సముదాయం, రూ.9.85 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ తదితర పనులకు శంకుస్థాపన చేశారు. కేతేపల్లి మండలం గుడిపల్లిలో రూ.2.74 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు.రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేసిందని సీఎం తెలిపారు. 25.30 లక్షల మంది రైతులకు రూ.20,617 కోట్ల రుణమాఫీ చేశామని, రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు జమ చేశామని చెప్పారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించామని, పేదలకు సన్నబియ్యం, రేషన్ కార్డులు అందిస్తున్నామని వెల్లడించారు.ఈ సందర్భంగా స్వయం సహాయక మహిళా సంఘాలకు స్త్రీనిధి కింద రూ.108.36 కోట్ల చెక్కును, మెప్మా మహిళలకు రూ.43.49 కోట్ల రుణాల చెక్కులను సీఎం అందజేశారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్ బి.చంద్రశేఖర్, ఎస్పీ శరత్‌చంద్ర పవర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు వాసవి క్లబ్ ఘన సన్మానం



**నేరేడుచర్ల, శుభోదయ డైనమిక్** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేరేడుచర్ల వాసవి క్లబ్, వనితా క్లబ్ ఆధ్వర్యంలో మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను పెన్నులు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు.వాసవి క్లబ్ అధ్యక్షుడు నీలా రామ్మూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాసరావు, హెచ్‌ఎంలు కే. పరుశురాం, ఎం. చంద్రమౌళి, మాజీ అధ్యక్షుడు వుటుకూరి నటరాజు, ఉప్పుల పుల్లయ్య, వనితా క్లబ్ అధ్యక్షురాలు చారగుండ్ల మల్లిక, సెక్రటరీ చెరుకు రాము, ట్రెజరర్లు చారగుండ్ల వెంకటేశ్వర్లు, జయిని శ్రీవాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



**నేరేడుచర్ల, శుభోదయ డైనమిక్** దిర్శించర్ల గ్రామానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చెన్నబోయిన క్రిష్ణయ్య పదవీ విరమణ సందర్భంగా యాదవ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి మెమెంటో అందజేశారు. కార్యక్రమంలో పార్థనబోయిన నాగరాజు, విజయ్‌కుమార్, చింతలచెరువు సతీష్, చెన్నబోయిన నవీన్, పగిడి శ్రీనివాస్, బుర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల కళాశాల అధ్యాపకులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు



**నేరేడుచర్ల,శుభోదయ డైనమిక్** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు పి. వెంకటరమణ, డా. మద్దిమడుగు సైదులు, కర్నాట శ్రీనివాసులు జిల్లా ఉత్తమ అధ్యాపక అవార్డులు అందుకున్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ లాల్ పవార్, డీఐఈఓ సులోచన రాణి చేతుల మీదుగా అవార్డులు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నీరజతో పాటు అధ్యాపకులు వారిని అభినందించారు.

## జంట హత్యల కేసులో సీన్ రీక్రియేషన్



**మోతె,శుభోదయ డైనమిక్** మోతె మండల కేంద్రంలో ఇటీవల సంచలనం సృష్టించిన జంట హత్యల కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అరెస్టు చేసిన నిందితులను శనివారం సంఘటనా స్థలానికి తీసుకెళ్లి సీన్ రీక్రియేషన్ నిర్వహించారు.డీఎస్పీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో నిందితులు ఘటన జరిగిన తీరును పోలీసుల ఎదుట పునర్నిర్మించారు. ఇంట్లోకి ప్రవేశించిన విధానం, దాడి, హత్య అనంతరం పరారైన తీరును నిందితులతో చేయించి చూపించారు. ఈ ప్రక్రియను పోలీసులు వీడియోగ్రఫీ ద్వారా రికార్డు చేశారు. సుమారు మూడు గంటల పాటు ఆధారాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సీఐ రామకృష్ణారెడ్డి, మోతె ఎస్సై లచ్చిరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో నిర్వహించనున్న ప్రెస్‌మీట్‌లో వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

## ప్రమాదవశాత్తు యాసిడ్ తాగిన రాకేష్‌కు రూ.10 వేల సాయం



**హుజూర్‌నగర్,శుభోదయ డైనమిక్** పట్టణంలోని శ్రీనగర్ కాలనీ 19వ వార్డుకు చెందిన వనపర్తి రాకేష్ ప్రమాదవశాత్తు యాసిడ్ తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ విద్యా సమితి అధ్యక్షులు పెండెం తారక్ గౌడ్, 19వ వార్డు కౌన్సిలర్ వల్లపుదాస్ కృష్ణ గౌడ్ రాకేష్‌ను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.రాకేష్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని చికిత్స నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, వార్డు సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీరామదాసు వెంకటరమణ చారిని పరామర్శించిన కీసర సంతోష్ రెడ్డి



**శుభోదయ డైనమిక్ న్యూస్ మోతే** సెప్టెంబర్ 5 మోతే మండలం రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో ఇటీవల గాయపడిన శ్రీరామదాసు వెంకటరమణ చారి ని పరామర్శించిన మోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ కోల లింగయ్య గౌడ్. ఉప సర్పంచ్ తాటికొండ సుజిత్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు కారింగుల లింగమూర్తి గౌడ్. కోరి పెల్లి విక్రమ్. కోల కృష్ణ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఇంటింటికి బాకీ కార్డు పంపిణీ బుద్ధ నాగరాజు



**శుభోదయ డైనమిక్ సిద్దిపేట** జిల్లా మేజర్ గ్రామపంచాయతీ జగదేవపూర్ లో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగరాజు ఆధ్వర్యంలో ఇంటింటా బాకీ కార్డ్ పంపిణీ నిర్వహించారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదంటూ ప్రజలకు ప్రభుత్వం బాకీ ఉన్న వివరాలతో కూడిన కార్డులు ఇంటింటికి పంపిణీ చేశారు ఈ సందర్భంగా బుద్ధ నాగరాజు మాజీ ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, కెసిఆర్ చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ఏమి లేదని, ప్రజలు మళ్లీ కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటికైనా నెరవేర్చాలని కోరుకుంటూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ధర్నాలు రాస్తారోకోలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సెయింట్ జాన్స్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**కారంపూడి, శుభోదయ డైనమిక్** కారంపూడిలోని సెయింట్ జాన్స్ పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు పాటలు, నృత్యాలు, ప్రసంగాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. గురువుల సేవలను కొనియాడుతూ, విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పెన్షనర్స్ కార్యాలయంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న పెన్షనర్స్



**శుభోదయ డైనమిక్ న్యూస్ హుజూర్ నగర్** : సమాజ అభ్యున్నతి కోసం అటు ఉపాధ్యాయులు ఇటు విశ్రాంత ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేయాలని హుజూర్నగర్ మండల ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గౌరవ అధ్యక్షులు అంకతి అప్పయ్య కోరారు. శనివారం స్థానిక ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అప్పయ్య మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులకు గురుతరమైన బాధ్యత ఉందన్నారు. విద్యార్థులకు సామాజిక స్పృహ కలిగించటంలో ఉపాధ్యాయులే కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ సందర్భంగా సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు జహురలం, ఊదరి రామ తారక, గొట్టే శ్రీనివాస్, విశ్రాంత ఉపాధ్యాయులు పులిపాటి నరసయ్య, అన్నమ్మలను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి సత్కరించారు. మెమెంటోలు అందజేశారు. సమావేశానికి సంఘ అసోసియేట్ అధ్యక్షులు ఎంఎస్ఎన్ రాజు అధ్యక్షత వహించగా సంఘ నాయకులు ఎం బి దేవదానం, వీరారెడ్డి, పి చంద్రశేఖర్, ధర్మోరి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, కే లక్ష్మయ్య, కెవిఎన్ మూర్తి, జక్కుల వెంకటేశ్వర్లు, ఎల్ వెంకటేశ్వర్లు, తెరిసా తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

**శుభోదయ డైనమిక్ న్యూస్ హుజూర్‌నగర్** : గరిడేపల్లి మండలం తాళ్ల మల్కాపురం



గ్రామానికి చెందిన కుక్కడపు వెంకటేశ్వర్లు గౌడ్ కుమార్తె వివాహ వేడుక హుజూర్‌నగర్ పట్టణంలోని లక్ష్మీనరసింహ గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది.

ఈ వివాహ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, ఏజీపీ కుక్కడపు బాలకృష్ణ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, కడియం వెంకట్ రెడ్డి, కుక్కడపు గురవయ్య గౌడ్, దొంతగాని నాగేశ్వరరావు, డాక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితులు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నరసింహపురంలో నీటి సమస్యకు ముందస్తు చర్యలు



**మునగాల, శుభోదయ డైనమిక్** నరసింహపురం గ్రామపంచాయతీ పరిధిలోని బీసీ ఇందిరమ్మ కాలనీ, ముస్లిం బజారులో నీటి సమస్య తలెత్తకుండా ఓ ప్రైవేటు వ్యక్తి బోరుకు నూతన మోటార్, పైపులైన్ ఏర్పాటు చేశారు. మోటార్‌ను సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎలినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే గ్రామంలో ఆరు ఇళ్ల వద్ద ఇంకుడు గుంతల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. పారిశుద్ధ్యం, విద్యుత్ సమస్యల పరిష్కారంతో పాటు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్, వార్డు సభ్యులు షేక్ అజీజ్ మియా, మీసాల బిక్షం, ఫీల్డ్ అసిస్టెంట్ ముత్తయ్య, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు




**కోదాడ, శుభోదయ డైనమిక్** విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టీఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు. బకాయిల కారణంగా విద్యార్థులు, వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని, ప్రభుత్వం ఇకనైనా బాధ్యతగా వ్యవహరించి విద్యార్థుల చదువులకు భరోసా కల్పించాలని కోరారు. కోదాడ పట్టణంలో టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల ర్యాలీలో పాల్గొన్న బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకూడదన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## నడిరోడ్డుపై బైక్ స్టంట్లు.. యువకుడిపై పోలీసుల చర్యలు




**మఠంపల్లి, శుభోదయ డైనమిక్** నడిరోడ్డుపై బైక్‌తో ప్రమాదకర విన్యాసాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన యువకుడిపై మఠంపల్లి పోలీసులు చర్యలు తీసుకున్నారు. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో జాన్‌పహాడ్--మట్టపల్లి రహదారిపై ఒంటి చక్రంపై బైక్ నడుపుతూ ప్రమాదకర స్టంట్లు చేస్తున్న పర్వతం గోపీచంద్ (19)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదకరంగా బైక్ నడుపుతూ ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించేలా వ్యవహరించిన యువకుడి బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. స్టంట్లు చేసిన యువకుడితో పాటు బైక్‌ను అందించిన అతని మామపై కూడా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ చరమందరాజు మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా, రహదారులపై ప్రమాదకర బైక్ స్టంట్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమాచారం అందిన వెంటనే స్పందించి యువకుడిపై చర్యలు తీసుకున్న ఎస్ఐ ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బందిని స్థానికులు అభినందించారు.

## మునిగడప ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**సిద్దిపేట జిల్లా శుభోదయ డైనమిక్** జగదేవపూర్ మండలంల మునిగడప గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు పాఠశాల ప్రాంగణంలో విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయ బృందానికి ఘనంగా సన్మానం చేసి, శాలువాలు, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. సమాజ నిర్మాణంలో మరియు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు పోషిస్తున్న పాత్ర అమూల్యమైనదని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శామాల , ఉపాధ్యాయుల బృందం, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి పేదలకు వరం



**జగదేవ్‌పూర్, శుభోదయ డైనమిక్** మాందాపూర్ గ్రామానికి చెందిన లింగాల లత భర్త మహేందర్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ప్రత్యేక చొరవతో సీఎం సహాయనిధి నుంచి రూ.18,500 ఆర్థిక సహాయం మంజూరైంది. మంజూరైన చెక్కును బి.జి. వెంకటాపూర్ సర్పంచ్ చెక్కల పరమేశ్వర్, మాందాపూర్ సర్పంచ్ లింగాల మౌనిక ముత్యం లబ్ధిదారుడి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ యాదవ రెడ్డికి, సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు. అనారోగ్య సమయంలో సీఎంఆర్ఎఫ్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు.

## కుట్టుమిషన్ల శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు



**జగదేవపూర్,శుభోదయ డైనమిక్** మండలంలోని బిజీ వెంకటాపూర్‌లో =ాజు×, మారి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టుమిషన్ల శిక్షణను పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పరమేశ్వర్, =ాజు× డైరెక్టర్ గేము నాయక్, కోఆర్డినేటర్ మొహమ్మద్ నజీమ్ అలీ, మారి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. శిక్షణతో స్వయం ఉపాధి పొందే అవకాశం కల్పించినందుకు మహిళలు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాబు, వార్డు సభ్యులు, శిక్షణ పొందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ 'బాకీ కార్డు'



**నేరేడుచర్ల, శుభోదయ డైనమిక్** బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన సమరభేరి కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలకు వివరిస్తూ నేరేడుచర్ల మండల, పట్టణ బీఆర్ఎస్ నాయకులు 'బాకీ కార్డు'ను విడుదల చేశారు. అనంతరం ప్రజలకు బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ జడ్పీటీసీ అన్నపురెడ్డి నారాయణరెడ్డి, అరిబండి సురేష్‌బాబు, దొండపాటి అప్పిరెడ్డి, యల్లబోయిన లింగయ్య యాదవ్, ఇంజమూరి యశోద రాములు, వాస జ్యోతి శేఖర్, ఎస్‌కే షాహీన్ హుస్సేన్, వస్కుల సుదర్శన్, గుర్రం మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న కీసర సంతోష్ రెడ్డి



**శుభోదయ డైనమిక్ న్యూస్ మోతే సెప్టెంబర్ 5** మోతే మండలం సిరికొండ గ్రామానికి చెందిన కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి కుమార్తె నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న మోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నందిగామ కృష్ణారెడ్డి వెంకట్ రెడ్డి మంగయ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శాంతినికేతన్ స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**శుభోదయ డైనమిక్ న్యూస్ మోతే సెప్టెంబర్ 5** మోతే మండలం కేంద్రంలో శ్రీ శాంతి నికేతన్ స్కూల్ నందు ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని టీచర్స్ కు శాలువాలు అందజేసి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసిన కరస్పాండెంట్ దోసపాటి ఎల్లయ్య. ప్రధానోపాధ్యాయులు దోసపాటి గోవర్ధన్. డైరెక్టర్ ఉప్పుల ఉప్పయ్య. ఉప్పుల గోపీచంద్. కోల రాధిక. సుజాత. హ మీద. సాధిక. స్వర్ణలత. సరిత. రాజేశ్వరి. ప్రమీల అటెండర్స్ పిచ్చయ్య. వసంత. విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## నరసింహులగూడెంకు 24 గంటల విద్యుత్ కోసం ప్రత్యేక లైన్ మంజూరు



**నడిగూడెం, శుభోదయ డైనమిక్** నరసింహులగూడెం గ్రామ ప్రజలకు 24 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు రేపాల సబ్‌స్టేషన్ నుంచి గ్రామానికి ప్రత్యేక విద్యుత్ లైన్‌ను మంజూరు చేసినట్లు గ్రామ సర్పంచ్ కుంచం ఇందిర నరసయ్య తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని సర్పంచ్ కుంచం ఇందిర నరసయ్య మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి ప్రత్యేక విద్యుత్ లైన్ మంజూరు చేయడంపై ఆమె మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేక విద్యుత్ లైన్ అందుబాటులోకి వస్తే గ్రామంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గి, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ నిరంతరంగా అందే అవకాశం ఉంటుందని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి గ్రామ ప్రజల తరపున ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా.. మోతే మండలానికి ఘనత

### ఐదుగురు ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలు.



**శుభోదయ డైనమిక్ న్యూస్ మోతే సెప్టెంబర్ 5** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలను ప్రకటించారు. ఇందులో మోతే మండల పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఐదుగురు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం విశేషం. మోతే మండల విద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న గోపాల్‌రావు, సిరికొండ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మారయ్య, శ్రీనివాసాచారి, రావిపహాడ్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పాపిరెడ్డి, నామవరం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కృష్ణయ్య జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలకు ఎంపికయ్యారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయడంతో పాటు విద్యాబోధనలో ప్రతిభ కనబరుస్తూ, పాఠశాలల అభివృద్ధికి అందించిన సేవలను గుర్తించి వీరిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మోతే మండలంలోని ఐదుగురు ఉపాధ్యాయులకు జిల్లా స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి పలువురు అభినందనలు తెలిపారు.

## జిల్లా ఉత్తమ అధ్యాపకుడిగా పజ్జూరి పుల్లయ్య



**తుంగతుర్తి,శుభోదయ డైనమిక్** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికైన తుంగతుర్తి ప్రభుత్వ కళాశాల గణిత అధ్యాపకులు పజ్జూరి పుల్లయ్యను జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, మెమెంటో అందజేసి అభినందించారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఆయన చేస్తున్న కృషిని కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, రాఘవపురం ఎక్స్‌రోడ్ ప్రజలు పుల్లయ్యకు అభినందనలు తెలిపారు.

EDITOR & PUBLISHER : PARVATHAM PARAMESH, PLACE OF PUBLICATION : 4-68, LAL LAXMI PURAM, KALLURU, MEDARAM NEREDCHARLA RAOD, SURYAPET,TELANGANA - 508218.
PRINTER : LAXMI NARAYANA KARNATI, RATNA GRAPHICS, PRINTING PRESS (NAME & ADDRESS) 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPPOSITE POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013. TGTEL/26/A2416, SHUBODHAYA DYNAMIC VAARTA